# కాలమ్ దాటని కథ

ఆనందం పట్టలేక పోతున్నాడు ఆనంద్.

ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కినట్టు ఫీలయ్యాడు. బ్యాంక్ టెస్ట్‌లో పాస్ అయ్యేసరికి వచ్చింది యింటర్వ్యూ. ఆనంద్‌కి కాస్త సెంటిమెంట్ ఎక్కువ. ఎవరైనా తుమ్మినా. పిల్లి ఎదురొచ్చినా ఆ పని జరగదని వెనక్కి వచ్చేస్తాడు. ఆ రోజు బయలుదేరాడు ఇంటర్వ్యూకి. ఎదురు రమ్మన్నాడు తల్లిని. అలాగే కొంచెం దూరం వెళ్ళగానే ఎదురయింది తోక వూపుకుంటూ శునకరాజం. ఒళ్ళంతా చెమటలు పట్టేశాయి ఆనంద్‌కి. జాబ్ వస్తుందో రాదోనని డౌట్ వచ్చేసింది. సరిగ్గా అప్పుడే ఎదురయ్యారు శాస్త్రులుగారు. మెరుపు లాంటిది కాకపోయినా మామూలు ఆలోచన వచ్చింది. ఆయన దగ్గరికి రాగానే. "నమస్తే శాస్త్రులుగారు" పలకరించాడు ఆనంద్.




"నమస్కారం! ప్రయాణం అయినట్టున్నారు-ఏమిటి విశేషం...." అడిగాడాయన చొరవగా.

"బ్యాంక్ యింటర్వ్యూ వచ్చింది వెడుతున్నా...."

"శుభం....నీకు ఉద్యోగం రావాలని దీవిస్తున్నా...వెళ్ళిరా..." దీవించారు శాస్త్రిలుగారు....

"చిన్న సందేహం...." వెలిబుచ్చాడు ఆనంద్....

"తక్షణమే అడుగు...."

"ఎదురొచ్చిన కుక్క ఎడమ వైపుగా వెడితేమంచిదా కుడివైపుగా వెడితేమంచిదా" అడిగాడు ఆనంద్.

"ఏ వైపు వెళ్ళినా కుక్కరవకుండా వెడితే మంచిదే...."నవ్వుతూ సెలవిచ్చారు శాస్త్రిలుగారు.... ఆ ధైర్యంతో వెళ్ళిన ఆనంద్‌కి వచ్చింది జాబ్:

[శ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారికి క్షమాపణలతో....]

—పోరంకి హేమా ప్రభాకర్

స్తుంది.

మరిడమ్మలో ధనార్జనమీద ఆశ కూడా రోజురోజుకీ పెనుభూతంలా పెరుగుతూనే వుంది. ఖర్చు రాసిన దాంట్లోంచి నాలుగవ వంతు మాత్రం ఖర్చుచేసి మిగిలినది కూడబెట్టడం ఆమెకి ఊపిరిలో ఊపిరై పోయింది.

జయరాజు పెత్తనం అక్కడ మరీ ఎక్కువ. అయిదడుగుల పొడుగున్నవాడు చదివేది అయిదో క్లాసు. రాజు. మరిడమ్మ కుడిభుజం లాంటివాడు. పిల్లల మంచిచెడ్డలు వాడే చూస్తాడు. వాడే గూఢచారిలా పనిచేసి అన్నీ మరిడమ్మకు చెప్తాడు. వాడెంత చెప్తే అంత. తప్పులుచేసిన వాళ్ళకి సరిగ్గా. చదవని వారికి. ఎదిరించి సమాధానం చెప్పిన వారికి రాజు తనే శిక్ష విధిస్తాడు.

ఒక్కొక్కరోజు ఒక్కొక్కరికి కర్రీ సఫర్ అంటాడు. అంటే ఆ రోజు ఆ ఫలానా కుర్రాడికి కూర వెయ్యరు. అలాగే పులుసు సఫర్-మజ్జిగ సఫర్ అంటూ అటు ఇంగ్లీషూ. తెలుగు కాకుండా వాడు వాగే వాగుడికి అక్కడ ఎంతో విలువ. ఆ శిక్షలన్నీ మరిడమ్మ అమలు జరుపుతుంది. ఒక్కొక్కరోజు అందరికీ చివ్వల అన్నం పెట్టాక. ఎవరైనా ఒక రిద్దరూ మిగిలిపోతే మళ్ళీ అందరి దగ్గరా ఒక్కొక్క ముద్దతీసి ఆ మిగిలిన వాళ్ళకి సద్దడం కూడా కద్దు. అందుకే కంచంలో అన్నం పడినాక గానీ పిల్లలకి పూర్తి ఆనందం కలగదు. కూర్చుని పులుసువేసి. వారు తినడానికి అనుజ్ఞ యిచ్చాక అందరూ అరక్షణంలో కంచాలు నాకేస్తారు.

సాంబడికి మూడురోజులుగా అన్నం సరిపోవడం లేదు నీరసంగా జ్వరమొచ్చినట్లుంది. ఆ రోజు మరో ముగ్గురువచ్చి చేరారు. అప్పటికే అన్నం వండటం అయిపోయింది. అందరికీ తెలుసు తమ అన్నం రొంచే వాళ్ళకి భాగమివ్వాలని. అందుకే సాంబడు కంచంలో అన్నంపడగానే పక్కకి తప్పుకున్నాడు. మధ్యాహ్నం వంటగదిలోంచి సంపాదించిన రెండు పచ్చిమిరపకాయలు నంజుకుంటూ గొడ్డన్నం మెక్కుతుండగా రాజు పట్టుకున్నాడు.

ఫలితం.

ఒక మొట్టికాయ— తలవాచే చీవాట్లు.

"అంత ఆకలితో సచ్చిపోతున్నావా! ఒరే రాజూ రేపు వీడికి కర్రీసఫర్" అంది మరిడమ్మ.

సాంబడి కళ్ళల్లో నీళ్ళు దిగమింగుకున్నాడు.

ఆ మర్నాడు కూర లేకుండా సంకటి లాంటి అన్నం మింగలేకపోయాడు. వారం తిరిగేసరికి సాంబడి పేగులు బయటపడ్డాయి. కళ్ళు గుంటలు పడ్డాయి.

చదువులో ఏ మాత్రం ముందుకెళ్ళలేకపోయాడు. వారం రోజుల్లో వాడికి అ, ఆలు మాత్రం అతి కష్టం మీద వచ్చాయి.

అంతేకాక వాడి దురదృష్ట మేమిటోగాని రాజుకి సాంబడ్ని చూస్తే వొళ్ళు మంట. అందుకే లేనిపోనివన్నీ చెప్పేవాడు వాడికి రోజూ ఏదో ఒక సఫర్ అయ్యేది

వాడికి జీవితం పెద్ద సఫరింగ్ అయిపోయింది. ఆ రోజు ఆదివారం. పొద్దున్నే వీరమ్మొచ్చి కొడుకుని చూసింది. సాంబడు తల్లిని వాటేసుకుని నిశ్శబ్దంగా ఏడ్చాడు. వాడి కన్నీళ్ళు చూసి ఆమె కరిగింది గానీ. పిల్లాడు బెంగపెట్టుకున్నాడని సరిపెట్టుకుని. దగ్గర కూర్చో బెట్టుకుని మరికొన్ని ఆశలు నూరిపోసి వెళ్ళిపోయింది. ఈసారి తల్లి వెళ్ళిపోతుంటే తను ఎడారిలో వున్నట్లు దాహంతో గొంతు పిడచకట్టుకుపోయినట్లు కళ్ళు పొడుచుకున్నా కనుపించని కారు చీకట్లో తనున్నట్లు వాడు విలవిల్లాడిపోయాడు.

పదేళ్ళ లేత మనసు మొదటిసారిగా. చాలా తీవ్రంగా ఆలోచించటం మొదలు పెట్టింది.

ఆరోజు పొద్దుటనుంచీ హాస్టలంతా హడావుడిగా వుంది. ఎక్కడెక్కడి దుమ్మూ ధూళీతీసి పారేశారు వంటలుకూడా పెద్ద ఎత్తున చేశారు. పిల్లల్ని ప్రత్యేకశ్రద్ధ తీసుకుని శుభ్రంగా వుంచారు. సాంబడికిదేమి అర్థం కాలేదు. వాడికి స్కూల్లో ఇచ్చిన నాలుగు పంక్తుల పాఠం కంఠతా రాలేదు. దానితో కుస్తీ పడుతున్నాడు. వాడి మనసులో చదువుకుందాము అనే కోరిక ఎప్పుడో వాడి రేకలు రాల్చేసింది. ఏమీ చెయ్యలేని వాడు మౌనంగా అక్కడే వుండిపోయాడు. అయినా అప్పుడప్పుడు మనసు మొరాయిస్తూనే వుంది.

ఆరోజు తనిఖీ చేయడానికి పెద్దలు చాలా మంది వచ్చారు. వారందరినీ సంతృప్తి పరిచింది మరిడమ్మ. వారందరి ముందూ పిల్లలకి కడుపునిండుగా అన్నం పెట్టి వారి మెప్పుపొందింది.

కాస్త జ్ఞానం తెలిసిన పిల్లలు ఇది గ్రహించకపోలేదు. అయినా ఎవ్వరూ నోరెత్తలేదు. నోరెత్తితే నోటిదగ్గర కూడు పోతుందని వారికి తెలుసు.

వెళ్ళబోయే ముందు ఆ వచ్చిన పెద్ద మనుషుల్లో ఒకాయన పిల్లల్ని పలకరించి ప్రశ్నలు వేశాడు.

"ఇక్కడ మీకు బాగుంటోందా?"

"చాలా బాగా ఉందండి" మొదట రాజు సమాధానం